

శంకర్‌పల్లి : ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రభావితం చేయడానికి భారీ మొత్తంలో డబ్బులు చేతులు మారుతున్నాయనే సమాచారంతో ఐటీ అధికారులు గురువారం మహేశ్వరం కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి సొంత గ్రామమైన మాసాని గూడలో ఉన్న ఆయన వ్యవసాయ క్షేత్రంలో సోదాలు నిర్వహించారు.

## వికారాబాద్‌కు ఎన్నికల వ్యయ పరిశీలకులు

వికారాబాద్, నవంబర్ 2 : అసెంబ్లీ సాధారణ ఎన్నికల సందర్భంగా వచ్చిన ఎన్నికల వ్యయ పరిశీలకులు రత్నాకర్ కాలో, మునిష్ రజనీలకు బుధవారం అనంతగిరి హరిత రిసార్ట్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నారాయణరెడ్డి పుష్పగుచ్ఛాలను అందించి స్వాగతించారు. రత్నాకర్ కాలో ఐఆర్‌ఎస్ తాండూరు, కొడంగల్ శాసనసభ నియోజకవర్గాలకు వ్యయ పరిశీలకులుగా, వికారాబాద్, పరిగి నియోజకవర్గాలకు మునిష్ రజనీ వ్యయ పరిశీలకులుగా వ్యవహరిస్తారు. జిల్లాలోని నియోజకవర్గాలు, రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టల వివరాలపై వ్యయ పరిశీలకులు ఆరా తీశారు. వ్యయ పరిశీలకులను స్వాగతించినవారిలో ఎస్పీ కోటిరెడ్డి, రిటర్నింగ్ అధికారులు, అదనపు కలెక్టర్లు రాహుల్‌శర్మ, లింగ్యానాయక్, ఆర్డీవోలు విజయ కుమారి, శ్రీనివాసరావు, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్, ఎంసీసీ నోడల్ అధికారి ఉపేందర్, డీఆర్డీవో కృష్ణన్, డీఎఫ్‌వో జ్ఞానేశ్వర్, డీసీవో శంకరాచారి ఉన్నారు.



వికారాబాద్ : సీఎం కేసీఆర్‌ను హైదరాబాద్‌లో గురువారం ఎంపీ రంజిత్‌రెడ్డితో వికారాబాద్ సీనియర్ నాయకుడు మహమ్మద్ హఫీజ్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

- అన్ని ఆర్డీవో కార్యాలయాల్లో ఆరోఁ కార్యాలయాల ఏర్పాటు
- ఈ నెల 3 నుంచి 10 వరకు నామినేషన్ల స్వీకరణ
- నామినేషన్ల స్వీకరణ కేంద్రానికి 100మీ. వరకు ఆంక్షలు
- శుభ ముహూర్తం చూసుకుంటున్న అభ్యర్థులు

# నేటి నుంచే.. నామినేషన్ల పర్వం

**జిల్లాలోని 8 నియోజకవర్గాల్లో ఎక్కడికక్కడ నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు**

రంగారెడ్డి, నవంబర్ 2 (నమస్తే తెలంగాణ) : శాసనసభ ఎన్నికల్లో ప్రధాన ఘట్టమైన నామినేషన్ల పర్వం శుక్రవారం నుంచి ప్రారంభమవుతున్నది. రంగారెడ్డి జిల్లాలో ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, చేవెళ్ల, షాద్‌నగర్, కల్వకుర్తి, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, ఎల్బీనగర్ నియోజకవర్గాలు ఉండగా ఎక్కడికక్కడ నామినేషన్లను స్వీకరించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు జిల్లాలో నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ భారతి హోలీకేరీ తెలిపారు.

### 100మీ. వరకు ఆంక్షలు

జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలకు అధికార యంత్రాంగం చకచకా ఏర్పాట్లు చేస్తున్నది. ఇప్పటికే పోలింగ్ కేంద్రాల గుర్తింపు, పోలింగ్ అధికారులకు శిక్షణ వంటి ప్రక్రియలను చేపట్టారు. శాసనసభ ఎన్నికలకు నోటిఫికేషన్ గత నెలలోనే వెలువడగా.. ప్రధాన ఘట్టమైన నామినేషన్ల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆరోఁ కార్యాలయంలో అకౌంటింగ్ టీం, వీవీటీ టీం, సీ విజల్, హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఈ సీసీ కెమెరాల్లో నిక్షిప్తం కానుంది. నామినేషన్ల వివరాలను ఎప్పటికప్పుడు ఎన్‌కోర్ అనే ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసేలా ఏర్పాటు చేశారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రానికి 100మీ. వరకు ఆంక్షలు విధించారు. వాహనాలేవీ 100మీ. దాటి లోపలకు రావడం కుదరదు. దరఖాస్తు సమయంలో ఐదుగురికి మాత్రమే అవకాశాన్ని కల్పించారు. అంటే.. అభ్యర్థితోపాటు మరో నలుగురికి మాత్రమే వెళ్లొచ్చు. సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు.

ఎన్నికల షెడ్యూల్‌కు ముందే సీఎం కేసీఆర్ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించారు. బీ–ఫామ్‌లను కూడా అందజేశారు. ప్రచారంలోనూ దూసుకెళ్తున్నారు. అదే ఊపుతో నామినేషన్లను సమర్పించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మంచి రోజు, మంచి ముహూర్తంలో నామినేషన్లు వేసేందుకు సమాయత్తమవుతున్నారు. ప్రతిపక్ష పార్టీలు మాత్రం అన్నింట్లోనూ వెనుకంజలోనే ఉన్నాయి. అభ్యర్థులను ప్రకటించడంలోనూ కాంగ్రెస్, బీజేపీ పార్టీలు జాప్యం చేశాయి. దీంతో ఇప్పటివరకు కూడా ఆయా అభ్యర్థులు ప్రచారంలోకి వెళ్లలేదు. ఇక కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అభ్యర్థులకు బీ–ఫామ్‌లనూ ఇవ్వలేదు. గతంలో నామినేషన్ల చివరి రోజు కూడా అభ్యర్థులను మార్చిన పరిస్థితులు ఉండడంతో ఇప్పటికీ ఈ రెండు పార్టీల అభ్యర్థులకు నామినేషన్లు వేసే విషయంలో సంశయం వెంటాడుతున్నది. ఈనెల 8తర్వాత మంచి ముహూర్తాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతుండడంతో చివరి రోజుల్లోనే పెద్ద ఎత్తున నామినేషన్లు దాఖలయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి.



షాబాద్ : చేవెళ్లలో నామినేషన్ల స్వీకరణ ఏర్పాట్లపై సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్




### ఎన్నికల ప్రక్రియ

ఈ నెల 3 నుంచి 5వ తేదీ ఆదివారం మినహా 10వ తేదీ వరకు ఆయా రిటర్నింగ్ అధికారి కార్యాలయాల్లో నామినేషన్లు స్వీకరిస్తారు. అభ్యర్థులు ఉదయం 11 గంటల నుంచి 3 గంటల వరకు తమ నామినేషన్లు దాఖలు చేసుకోవచ్చు. అభ్యర్థితో పాటు మరో నలుగురికి మాత్రమే నామినేషన్లు వేసుకునేందుకు అనుమతి ఇస్తారు. గుర్తింపు పొందిన పార్టీల అభ్యర్థులకు ఒక్కరు ప్రతిపాదన చేయాలని, ఇండిపెండెంట్, రిజిస్టర్ పార్టీల అభ్యర్థులకు పదిమంది ప్రతిపాదన చేయాలి. సాధారణ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు జనరల్ స్థానాల వారికి రూ.10వేలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రూ.5వేలు డిపాజిట్ చేయాలి. అభ్యర్థుల ఖర్చు రూ.40లక్షలకు లోబడి ఉండాలి. ఒక్కో అభ్యర్థి నాలుగు సెట్ల వరకు నామినేషన్లు దాఖలు చేసుకోవచ్చు. గుర్తింపు పొందిన పార్టీల అభ్యర్థులు ఏ, బీ ఫారాలను కూడా తప్పనిసరిగా అందజేయాలి. ఈ నెల 13న నామినేషన్ల పరిశీలన, 15న ఉపసంహరణ, 30న పోలింగ్, డిసెంబర్ 3న కౌంటింగ్ ప్రక్రియను చేపట్టనున్నారు.

## నామినేషన్లకు ఏర్పాట్లు పూర్తి

**రంగారెడ్డి కలెక్టర్ భారతి హోలీకేరీ**

**ఇబ్రహీంపట్నం ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాట్ల పరిశీలన**

ఇబ్రహీంపట్నం : రంగారెడ్డిజిల్లాలో సాధారణ ఎన్నికల కోసం నేటి నుంచి ప్రారంభమయ్యే నామినేషన్ల ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు రంగారెడ్డి కలెక్టర్ భారతి హోలీకేరీ అన్నారు. గురువారం ఆమె ఇబ్రహీంపట్నం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్లకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల నామినేషన్లకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసుకోవాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

### రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద 144 సెక్షన్

జిల్లాలోని అన్ని రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల వద్ద వందమీటర్ల లోపు 144 సెక్షన్ అమలులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. 144 సెక్షన్ అమలులో ఉన్నందున నిబంధనలకు లోబడి అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసుకోవాలన్నారు. నామినేషన్లు వేయటానికి వచ్చే అభ్యర్థులు తమ వెంట వచ్చే నలుగురికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. ఈ నెల 10న నామినేషన్ల చివరితేదీ అని 13న స్క్రూట్నీలుంటాయన్నారు. 15న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని ఆమె అన్నారు. కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు ఆర్డీవో అనంత్‌రెడ్డి, తహసీల్దార్లు అన్వర్, శ్రీకాంత్‌రెడ్డి ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

BUSINESS OFFER
★ ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయం, పర్యావరణానికి అనుకూలం. 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న *బయోడిగ్రేడబుల్* కవర్లను మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి: 9848211153, 9490786468.
NT-320324-AII

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి : 80966 77665
తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962

## బీఆర్‌ఎస్‌లో జోరుగా చేరికలు

- గులాబీ గూటికి గాన్‌గట్టుతండా ప్రజలు
- బీఆర్‌ఎస్‌లో చేరనున్న వెల్దండ మాజీ ఎంపీపీ పుట్టా
- కొట్ర, తిమ్మినోనిపల్లి, చొక్కన్నపల్లిలో ఇంటింటి ప్రచారం
- పాల్గొన్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



చొక్కన్నపల్లిలో ప్రచారంలో వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

వెల్దండ, నవంబర్ 2 : వెల్దండ మండలంలో బీఆర్‌ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతున్నది. ఇటీవల రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన వెల్దండ మాజీ ఎంపీపీ పూట్టా రాంరెడ్డి కొంతమంది నాయకులు కాంగ్రెస్‌లోకి రావడం ఇష్టం లేక తిరిగి బీఆర్‌ఎస్‌లోకి రావడానికి సిద్ధమయ్యారు. గురువారం వెల్దండ మండలం చొక్కన్నపల్లి గ్రామంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను కలిసి ఆయనకు మద్దతుగా కలిసి ప్రచారం నిర్వహించారు. గాన్‌గట్టుతండాకు చెందిన ఉప సర్పంచ్ మారుతిరమేశ్ తోపాటు మరో 50 మంది బీఆర్‌ఎస్ మండల నాయకుల సమక్షంలో పార్టీ కార్యాలయంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఇప్పటికే మండల పరిధిలోని కంటోన్‌పల్లి గ్రామానికి చెందిన శ్రావణ్‌తో పాటు మరో 50 మంది గులాబీ గూటికి చేరారు.

### కొట్ర, చొక్కన్నపల్లి, తిమ్మినోనిపల్లిలో ఇంటింటి ప్రచారం

మండల పరిధిలోని కొట్ర, చొక్కన్నపల్లి, తిమ్మినోనిపల్లి గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చొక్కన్నపల్లి గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు చేసి ప్రచారం ప్రారంభించారు. గ్రామంలో మహిళలు, వృద్ధులతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడి ప్రభుత్వ పథకాలు వివరించారు. కొట్ర, తిమ్మినోనిపల్లి గ్రామాల్లో ర్యాలీలు, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్యగౌడ్, సర్పంచ్ వెంకటేశ్వర్‌రావు, రైతు బంధు సమితి అధ్యక్షుడు భాస్కర్‌రావు, మాజీ జడ్పీటీసీ రాములమ్మ, వార్డుసభ్యులు లక్ష్మీప్రసాద్, సాయిలు, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీను, రాము, కృపానందం ఉన్నారు.